క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి : విశ్వహిందూ పరిషత్ జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం ఆ సంఘం తెలంగాణ ప్రాంత కార్యదర్శి పండరినాథ్ ప్రకటించారు. విశ్వ హిందూ పరిషత్ జిల్లా ధర్మప్రసార్ ప్రముఖ్‌గా కోకత సందీప్, జిల్లా సంయోజక్‌గా మేకల భాను, సహ సంయోజక్‌గా మార్క శ్రావణ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడిగా కొంతం అనంతరెడ్డి, సహసేవా ప్రముఖ్‌గా కిశోర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సహ కార్యదర్శి తోట భానుప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పోత్నక్ రాఘవేందర్, శ్రీశైలం యాదవ్, చామ రవీందర్, గరిసే శేఖర్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేణుకాఎల్లమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడిగా నర్సింహ

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ఇందిరానగర్‌లో గల శ్రీ రేణుకాఎల్లమ్మ దేవాలయ నూతన కమిటీ అధ్యక్షుడిగా చెరుకు నర్సింహను సోమవారం జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన నర్సింహను కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, పెద్దల నర్సింహ, నల్ల లక్ష్మణ్ సన్మానించారు. కార్యక్రమంలో కరగల్ల కుమార్, కుక్క స్వామి, బాలరాజు, గుర్రు దానయ్య, ఎర్ర శంకరయ్య, కొమ్ము లక్ష్మణ్, ముత్యాలు, శ్రీను, పెద్దల శ్రీను, వెంకటేశ్, బిక్షపతి, లింగస్వామి, రాజు, సతీష్ పాల్గొన్నారు.

క్విజ్ పోటీలో విద్యార్థుల ప్రతిభ

రామన్నపేట : ఆర్థిక అక్షరాస్యతపై సోమవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో మండలంలోని వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. కని పాఠశాలకు చెందిన టి.జ్ఞానేశ్వర్, కె.తరుణ్‌లు తృతీయ స్థానంలో నిలిచారు. వారికి నిర్వాహకులు మెమెంటో‌తో పాటు రూ.10వేల నగదు అందజేశారు. వారివెంట లీడ్‌బ్యాంక్ మేనేజర్ రామక్రిష్ణ, గైడ్ టీచర్ ఎస్.సీనారెడ్డి ఉన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కలెక్టర్ పమేలా సత్పతి, డీఈఓ కె.నారాయణరెడ్డి, దాశరథి పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య, సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు ఎర్రోళ్ల లక్ష్మమ్మ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రవ్వ అనసూయ, ప్రధానోపాధ్యాయుడు సత్తిరెడ్డి అభినందించారు.

పేదలను మోసం చేస్తున్న ప్రభుత్వం

ఆలేరురూరల్ : పేదలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంటేష్ అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీఓ ఎండీ సలీంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కనకయ్య, శ్రీనివాస్, పరుశరాములు, ఆంజనేయులు, వెంకటేష్, రవి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

భూదాన్‌పోచంపల్లి : కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. సోమవారం కార్మికులకు కనీస వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి ర్యాలీ, ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో స్వామి, నర్సింహ, భీమయ్య, బాబు, అంజమ్మ, వెంకటమ్మ, కవిత, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

చౌటుప్పల్ : జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తున్న వ్యక్తులు, వెబ్‌సైట్‌లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జనసేన పార్టీ మండల, పట్టణ అధ్యక్షుడు పర్నె శివారెడ్డి, తొర్పునూరి లింగస్వామిలు సోమవారం ఎస్సై ధనుంజయకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దగోని లింగస్వామి, మర్ల శ్రీశైలం, రాజశేఖర్, మల్లేష్, మామిడి శివ, నరేష్, చంద్రశేఖర్, రంజిత్, శ్రీకాంత్, రాజు, వెంకటేష్, ఇంద్రపాల్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

సంస్థాన్ నారాయణపురం: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఇన్‌కమ్ రాష్ట్ర చీఫ్ కమిషనర్ యాదగిరి అన్నారు. సోమవారం మండలంలోని పుట్టపాక గ్రామంలోని జెడ్పీ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం గోవర్దన్, సర్పంచ్ సామల భాస్కర్, విజయ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడీకార్డులు అందజేత

గుండాల : మండలంలోని సుద్దాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం యూనియన్ బ్యాంకు మేనేజర్ ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ బత్తిని అర్జున్ గౌడ్ తన సోదరుడు బత్తిని విజయ్‌కుమార్ జ్ఞాపకార్థం గుర్తింపుకార్డులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి, అయిలయ్య గౌడ్, మధుసూదన్ గౌడ్, మొగులాల్, వేణుగోపాల్‌రెడ్డి, రాములు, మహోదయ్, ప్రభాకర్ తేజ, కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రావణి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు అమరేందర్ పాల్గొన్నారు.

బస్సు సర్వీసు ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం: సర్వేల్, గుజ్జ గ్రామాలకు ఏర్పాటు చేసిన బస్సు సర్వీస్‌ను సర్వేల్ సర్పంచ్ కట్టెల భిక్షపతి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నర్రి పావని, కట్టెల సత్తయ్య, ఎల్లంకి యాదయ్య, నందగిరి జగత్‌కుమార్, చిలక రాజు, బుగ్గయ్య పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



భువనగిరి : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు



భూదాన్‌పోచంపల్లి : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

భువనగిరి : యాదగిరిగుట్ట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్న 1995–96 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు సోమవారం పట్టణ శివారులోని ఓ హోటల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడిగా గడిపారు. తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో సత్తయ్య, భూపాల్‌రెడ్డి, నర్సింహ రెడ్డి, విద్యావతి, రవీందర్, జహంగీర్, వెంకటేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ సంతోష్ విద్యానికేతన్ పాఠశాలలో చదువుకున్న 2001–02 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరి యోగక్షేమాలను ఒకరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపల్, ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగభూషణ్, వెంకటేశ్, మాధవరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలరత్నం, శ్రవన్, రుద్ర జ్ఞానేశ్వర్, రామలింగారెడ్డి, తండ శిల్ప, వాణి, బాత్క శోభ పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని జనంపల్లి, ఉత్తటూరు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు సోమవారం నార్కట్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పోచబోయిన మల్లేశం, ఎంపీటీసీ సుధీర్‌బాబు, సర్పంచ్ రేఖ యాదయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు బండ దామోదర్ రెడ్డి, జెట్టి సైదులు, కిషన్, కృష్ణ, రామక్రిష్ణ, నక్క నరేందర్ పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో బీరం రాజురెడ్డి, రాంరెడ్డి, హరికృష్ణ, ఉపేందర్, ఎల్లయ్య, బాబు, వెంకటేష్, రాజు, మాలింగం, వంగాల మారయ్య, నరేష్ పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

ఉపాధి పనుల్లో కూలీలను పెంచాలి

భువనగిరి : డీఆర్‌డీఓ నాగిరెడ్డి సోమవారం భువనగిరిలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశమై ప్రభుత్వ పథకాల అమలుతీరుపై సమీక్షించారు. అదే విధంగా నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, నీటి వసతి, స్వచ్ఛ సర్వేక్షణ్‌పై చర్చించారు. ఉపాధిహామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని, అడిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గుత్తా నరేందర్ రెడ్డి, ఎంపీఓ అనురాధ, ఏపీఓ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీ విజయలక్ష్మి

గుండాల : చేనేత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని జౌళి శాఖ ఏడీ విజయలక్ష్మి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో చేనేత కళాకారులకు చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత కార్మికులకు త్రిఫ్ట పథకాన్ని అందిస్తుందని తెలిపారు. ప్రతి చేనేత కార్మికుడికి జియో ట్యాగ్ నంబర్ వేయించినట్లు తెలిపారు. నేతన్న బీమా పథకంలో 170 మంది అర్హులకుగాను ఇటీవల మరణించిన మధుకు బీమా అందిస్తామని తెలిపారు. అనంతరం చేనేత కార్మికులకు బీమా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా జౌళి శాఖ ఏడీ విద్యాసాగర్, డీఎంఓ కళింగారెడ్డి, చైర్మన్ దుడుక ఉప్పలయ్య, కోశాధికారి బిట్ల ఉమారాణి, డైరెక్టర్లు కూరపాటి రవి, నోముల సోమయ్య, చామల ఉప్పలయ్య, చుంచు నర్సమ్మ, మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలు ఐక్యంగా ముందుకు సాగాలి



సభ్యత్వం అందజేస్తున్న సంఘం నాయకులు

మోత్కూరు : పద్మశాలీలు ఐక్యంగా ముందుకు సాగాలని తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పద్మశాలీ కాలనీలో తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గ్రామ పంచాయతీ నుంచి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల వరకు కుల జనాభా వాటా ప్రకారం వివిధ రాజకీయ పార్టీలు పద్మశాలీలకు సీట్లు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కూరపాటి రాములు, కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, పసునూరి యాదగిరి, వంగి రాములు, పసునూరి లక్ష్మి, వెంకటేశ్వర్లు, రమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

తుర్కపల్లి: ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రాంతన్ని అభివృద్ధి చేయడంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. అనంతరం తహసీల్దార్ బ్రహ్మయ్యకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య, గుంటిపల్లి సత్తయ్య, బొట్టు భూమయ్య, వల్లపు భగవంతు, మల్లయ్య, అమా ల్, నాగారం అంజయ్య, భూమయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బుగ్గ రాములుకు నివాళి

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు బుషిపాక బుగ్గరాములు సంతాప సభను సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. రాములు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, రాంరెడ్డి, యాదిరెడ్డి, అంజయ్య, యాదగిరి పాల్గొన్నారు.

14న పద్మబ్రాహ్మణ పురోహిత సంఘం సమావేశం

భూదాన్‌పోచంపల్లి : రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఈ నెల 14న జిల్లా పద్మబ్రాహ్మణ పురోహిత సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అవురేను కృష్ణశాస్త్రి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరంలో 630,631 సర్వే నంబర్లలో గల ప్రభుత్వ భూమిని ఆక్రమించడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని ఆ గ్రామ ఎంపీటీసీ పూస బాలమణి సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆమె వెంట మాజీసర్పంచ్ పూస బాలనర్సింహ పాల్గొన్నారు.

సర్వే చేయించాలని వినతి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గ్రామంలోని సర్వే నెంబర్ 616, 620లో సర్వే చేయించాలని కోరుతూ పలువురు గ్రామస్తులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

లూయిస్ డాగురె వర్ధంతి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల అధ్యక్షుడు గుద్దేటి పాండు, ఉపాధ్యక్షుడు రచ్చ సుధాకర్, ప్రధానకార్యదర్శి కేమ విష్ణుమూర్తి, రవ్వ నవీన్, గణేశ్, గౌరవ సలహాదారు చింతల రామకృష్ణ పాల్గొన్నారు.

సమీర్‌కు ఎంపీ పరామర్శ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని డ్రైవర్స్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండీ.సమీర్ ఇటీవల గుండెపోటుకు గురై హైదరాబాద్‌లోని గ్లోబల్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం సమీర్‌ను పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు పైళ్ల సోమిరెడ్డి, పైళ్ల నర్సిరెడ్డి, తండ సత్తయ్య పాల్గొన్నారు.

మాజీ ఉపసర్పంచ్ కడారి వెంకన్నకు నివాళి

అడ్డగూడూరు : మండల పరిధిలోని మానాయికుంట గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కడారి వెంకన్న (45) సోమవారం మృతి చెందాడు. వెంకన్న మృతదేహాన్ని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ. 50వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వడ్డెపల్లి రవి లింగయ్య, రాచకొండ రమేష్, చిరంజీవి, పాండు, అంజయ్య పాల్గొన్నారు.

చారికి..

భువనగిరి : పట్టణానికి చెందిన చారి సోమవారం మృతి చెందాడు. మృతదేహాన్ని బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కృష్ణాచారి, కోల్లోజు సతీష్‌కుమార్, నక్కల లక్ష్మినారాయణ, నరసింహ స్వామి పాల్గొన్నారు.

13న మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

ఆలేరురూరల్ : ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీగా నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు ఈ నెల 13న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట అన్నారు. సోమవారం ఆలేరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలి కోరారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోత్కుపల్లి ప్రవీన్, పత్తి వెంకటేష్, కుండె సంపత్, ఎసిరెడ్డి మహేందర్‌రెడ్డి, దయ్యాల సంపత్ పాల్గొన్నారు.

కేసీఆర్, కేటీఆర్‌లను విమర్శించే స్థాయి మందుల సామేల్‌కు లేదు

అడ్డగూడూరు: కేసీఆర్, కేటీఆర్‌లను విమర్శించే స్థాయి మందుల సామేలుకు లేదని బీఆర్ఎస్ మండల నాయకుడు గూడెపు పరమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌కి మందుల సా మేల్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ , రవి, నరేష్, ప్రవీన్, లక్ష్మణాచారి, అఖీల్, బాబు, సైదులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

చౌటుప్పల్ : చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్య తీసుకుంటామని సీఐ దేవేందర్ అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై ధనుంజయ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.20వేలు ఇవ్వాలి

భూదాన్‌పోచంపల్లి : పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.5వేలు ఇవ్వాలని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సోమవారం ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే స్వచ్ఛ భారత్‌లో తెలంగాణకు అవార్డులు వస్తున్నాయంటే అది, పారిశుద్ధ్య కార్మికుల పుణ్యమే అని అన్నారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజలకు సేవ చేశారన్నారు. పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, బండారు ప్రకాశ్‌రెడ్డి, సర్పంచ్ బొడిగె శంకరయ్య, ఉపసర్పంచులు పడాల సతీష్‌చారి, ఉడుతల సాయి, బుర్రి రమేశ్‌రెడ్డి, కోట సురేందర్, స్వామి, నర్సింహ, భీమయ్య, బాబు పాల్గొన్నారు.



భూదన్‌పోచంపల్లి : సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రామన్నపేట : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, టీడీపీ రాష్ట్రకార్యదర్శి రాపోలు నర్సింహ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు వేదాసు శ్రీధర్ డిమాండ్ చేశారు. సోమవారం రామన్నపేటలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి, మంచిరాజు శరత్‌చందర్, నోముల మారయ్య, వెంకటేష్, పెంటయ్య, వెంకటేశం, విజయభాస్కర్, యాదయ్య, గణేష్, ఫజల్‌బేగ్, బలరాం, రాములు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో చేపట్టిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె సోమవారం కొనసాగింది. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శి జల్లి రాములు, నాయకులు మారుపాక వెంకటేశం, మహిళ అధ్యక్షులు గుర్రం రాజమణి గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పెండెం సత్యపాల్, నోముల స్వామి, కూరెల్ల కిష్టయ్య, జ్ఞానేశ్వర్, పత్తెపురం సుధాకర్, బోడ రామనర్సయ్య, తాల్లపెల్లి నర్సయ్య పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

బొమ్మలరామారం : పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సల్లూరి కుమార్, రాగీరు భిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు సోమవారం సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ర్యాకల శ్రీశైలం, సిద్దెంకి యాదగిరి, లక్ష్మీకాంతం, బాలయ్య, అండమ్మ, బాలమణి, మైసయ్య, ఎల్లమ్మ, అమీర్ అలీ పాల్గొన్నారు.

రాజాపేట : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. సమ్మెకు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్దన్, బీఎస్పీ మండల అధ్యక్షుడు కొమ్ము ప్రకాష్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో వేముల హేమలత, ముడావత్ వసంత, వరలక్ష్మి, ఎడ్ల రాము, లక్ష్మ ణ్, మాచర్ల రాజయ్య, కనకయ్య పాల్గొన్నారు.

గుండాల : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో పరశరాములు, యాదగిరి, సురేష్, మల్లయ్య, శ్రీనివాస్, ఇందిరమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి, మీడియా కో ఆర్డినేటర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మెకు సోమవారం ఆయన మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బోరెడ్డి వనజహన్మంత్‌రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేశ్‌గౌడ్, సురేశ్, రమేశ్, యాదగిరి, ఆశోక్, స్వామి, నర్సమ్మ, లక్ష్మి, రాములమ్మ పాల్గొన్నారు.

మోటకొండూరు : తమ సమస్యల పరిష్కారం కోసం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహించనున పంచాయతీ కార్మికుల సోమవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా ఎంపీడీఓ కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. సమ్మెకు బోలగాని సత్యనారాయణ, తమ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జేపీసీ చైర్మన్ కొల్లూరి ఆంజనేయులు, బాలరాజు, గణేష్, మధు, పరమేశ్వర్, వీరస్వామి, భాగ్య, కవిత, అరుణ, పద్మ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం కొనసాగింది. ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం తగదని పలువురు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలాలు అందించాలి

వలిగొండ : కాళేశ్వరం కాల్వకు తూమును ఏర్పాటు చేసి బునాదిగాని కాల్వ ద్వారా గోదావరి జలాలను అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. సోమవారం మండలంలోని పహిల్వాన్‌పురం, ఎర్రంబెల్లి గ్రామాల మధ్యన ఉన్న బునాదిగాని కాల్వపై నుంచి వెళుతున్న కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం ఖర్చులేకుండా కాళేశ్వరం కాల్వకు తూము ఏర్పాటు చేసి బునాదిగాని కాల్వ ద్వారా నీటిని నింపడంతో ఆత్మకూర్, మోత్కూర్ , అడ్డగూరు మండలాల రైతులకు సాగునీరు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజు, సిర్పంగి స్వామి,గడ్డం వెంకటేష్ ,చీర్క శ్రీశైలం రెడ్డి,వాకిటి వెంకటరెడ్డి,దొడ్డి బిక్షపతి, రేపాక ముత్యాలు,దండం నర్సిరెడ్డి,బందారపు ధనంజయ, వట్టిపల్లి చంద్రయ్య వనగంటి స్వామి, ఎలిమినేటి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరం కాల్వను పరిశీలిస్తున్న నాయకులు

ముగిసిన బోనాల మహోత్సవం



పూజలు చేస్తున్న ఆలయ ఈఓ, కమిటీ సభ్యులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని శ్రీఆందోళ్ మైసమ్మ దేవాలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న వార్షిక బోనాలోత్సవ వేడుకలు ముగిశాయి. ఇందులో భాగంగా సోమవారం ఆలయంలో గణపతి పూజ, సామూహిక కుంకుమార్చన, పూర్ణాహుతి హోమం నిర్వహించారు. కొమిరిశెట్టి విజయ్‌కుమార్–శిరీష దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఎస్.మోహన్‌బాబు, ఆలయ చైర్మన్ సిద్దిపేట శేఖర్ రెడ్డి, సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, బాబు, ప్రతాప్‌రెడ్డి, శంకరయ్య, రమేష్, నవీన్‌కుమార్, ఎర్రయ్య, పొన్నయ్య, శ్రీధర్, మహేందర్ పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించే వరకు పోరాటం



ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

భువనగిరి : పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించే వరకు పోరాటం చేస్తామని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రేమ్ పావని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ ఏఓ మందడి ఉపేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య రాష్ట్ర నాయకురాలు నళిని, ఎండీ ఇమ్రాన్, వెంకటేష్, శోభన్‌బాబు, లక్ష్మయ్య, కృష్ణ, ముంతాజ్‌బేగం, వసంత, సంధ్య, లక్ష్మీ, అనసూర్య, లలిత, నిర్మల, సునిత, అండాలు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

మోత్కూరు : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. విద్యారంగంలోని సమస్యల పరిష్కారానికి ఈ నెల 12న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యాసంస్థలకు బంద్‌కు సంబంధించిన నోటీసులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శాంతికుమార్, సుర్జీత్, చింటూ, నవీన్ పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు అనుమతించాలి

అడ్డగూడూరు : మండల కేంద్రంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు అనుమతించాలని కోరుతూ సోమవారం బీసీ రిజర్వేషన్ సాధనసమితి, కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గీత కార్మిక సంఘం అధ్యక్షుడు పూజారి సైదులు , బీజీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ అధ్యక్షుడు ఆనంతుల దేవాంజీ, బుర్ర యాదయ్య, కృష్ణ పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

తుర్కపల్లి: మండలంలోని వాసాలమర్రిలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా నూతన పంచాయతీ భవన నిర్మాణానికి సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ శంకుస్థాపన చేశారు. పనులు పారదర్శకంగా ఉండాలని, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జినుకుల శ్యాంసుందర్, డీపీఓ సునంద, ఈఈ వెంకటేశ్వర్లు, ఏఈ తులసి క్రిష్ణ, కార్యదర్శి శ్రీనివాస్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

తుర్కపల్లి: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బోరెడ్డి జ్యోతిఅయోధ్యరెడ్డి అన్నారు. సోమవారం పలువురు కాంగ్రెస్ నాయకులు ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోరెడ్డి వనజహన్మంత్‌రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేశ్‌గౌడ్, కోటా సురేశ్, యాదగిరి, ఆశోక్, శ్రీనివాస్, యాదగిరి, శ్రీనివాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ టికెట్ బీసీలకు ఇవ్వాలి

వలిగొండ : రాబోయే అసంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ టికెట్ బీసీలకు ఇవ్వాలని కాంగ్రెస్ నాయకుడు పంజాల రామాంజనేయులు గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భువనగిరి అసెంబ్లీ టికెట్ బీసీలకు కేటాయిస్తే భువనగిరి కోటపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో కాసుబా శ్రీనివాస్ రావు, ప్రమోద్‌కుమార్, జహంగీర్, వాకిటి అనంతరెడ్డి, తుమ్మల యుగందర్ రెడ్డి, గోద శ్రీనివాస్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అధిక ఫీజులను నియంత్రించాలి

బొమ్మలరామారం : ప్రైవేటు విద్యాలయాల్లో అధిక ఫీజులను నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడ్యా రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలోని సిబ్బంది శిరీషకు వినతి పత్రం అందజేశారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దీరావత్ అఖిల్,,శివరాం, గణేష్, సాయిరాం, రాజశేఖర్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ఆలేరురూరల్ : ఆలేరు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులకు సోమవారం అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాల సమయంలో ఎలా వ్యవహరించాలి, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తమను కాపాడుకోవడంతో పాటు, ఇతరులను రక్షించడంపై మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి ముఖేష్‌కుమార్, ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయులు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓపీ కోసం తప్పని ఇబ్బందులు

భువనగిరి : పట్టణంలోని జిల్లా కేంద్ర ఆస్పత్రికి వచ్చే రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆస్పత్రిలో ప్రతి సోమవారం, గురువారం రోజుల్లో ఓపీ విభాగంలో సాధారణ రోగులతో పాటు గర్భిణులు చికిత్స కోసం వస్తుంటారు. గర్భిణులకు, జనరల్ రోగులకు ఒక్కొక్క కౌంటర్ మాత్రమే ఏర్పాటు చేయడంతో ఓపీ కోసం గర్భిణులు, రోగులు బారులుదీరారు. ఉక్కపోత, తోపులాటతో గర్భిణులు, రోగులు ఇబ్బందులు పడ్డారు. సదరం క్యాంప్ నిర్వహించే కేంద్రం వద్ద ఇదే పరిస్థితి నెలకొంది.



ఓపీ కౌంటర్ వద్ద రోగులు, గర్భిణులు